సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,6 డిసెంబర్ 2024


# మణికంఠుల రాకతోనే శబరిగిరివైభవం



కాకినాడ, మేజర్‌న్యూస్ : కేరళ అడవుల్లో కొలువై వున్న హరిహరపుత్రుని అయ్యప్ప వైభవం కన్నె స్వామిగా మణికంఠుల రాకతోనే లోకకళ్యాణం సిద్దిస్తున్నదని భోగి గణపతిపీఠం పేర్కొంది. ఒక ఉగాది వత్సరం పాటు అస్కలిత బ్రహ్మచర్యంతో అయ్యప్పదీక్ష జయప్రదం కాగలిగిన ఫలితంతోనే సర్వజిత్ నామ సంవత్సరంలో భోగి మంటల్లో రావి మాను దుంగ నుండి అయ్యప్ప సోదరుడు గణపతి స్వయంభువుగా మకర సంక్రాంతి రోజున ప్రభవించారని, ఆ క్రమంలోనే 2014లో పీఠం నుండి శబరిమల పాదయాత్ర జయప్రదంగా జరిగిందని పీఠం వ్యవస్థాపక ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు, వరలక్ష్మి దంపతులు తెలిపారు.పీఠం అధిదేవతగా ప్రతిరోజూ అయ్యప్ప అష్టోత్తరం సంక్రాంతిసంధ్యలో పడిహారతి సంప్రదాయంగా జరుగుతున్నదన్నారు. ఏటా ముగ్గురు కన్నె స్వాములను శబరిమలకు పంపడాన్ని పీఠం సంప్రదాయంగా పాటిస్తున్నామన్నారు. గురువారం ఉదయం కన్నెస్వామితో అయ్యప్పకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి తీర్థప్రసాదం అందజేశారు.

ద్రాక్షారామ రాజరాజేశ్వరి పీఠాధిపతి శివశ్రీ కాళ్ళ సాంబశివరావు, యల్లాప్రగడ పద్మనాభ గురుస్వామి, ఎం.ఎస్.ఎన్.చార్టీస్ విశ్రాంత ప్రిన్సిపాల్ సి.హెచ్.వి.ఎస్. రమణమూర్తి, విశ్రాంత ఎం.పి.డి.ఓ. భమిడి శివమూర్తి, రామచంద్రపురం ఇన్ ఛార్జ్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ వెంకట్రావు, పద్మనాభ అయ్యప్ప పీఠం సేవకులు ఉమా గురుస్వామి, జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షురాలు రమాదేవి ఆధ్వర్యంలో అయ్యప్పస్వాముల ఇరుముడులకు పీఠంలో మంగళ హారతులుఅందుకుని 32వ శబరిమలయాత్రకు పయనమయ్యారు. తొలుతగా ఇరుముడు లతో వచ్చిన స్వాములకు పాదపూజ చేసారు.

## ఏజెన్సీ ప్రాంతంలో..
# ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు ప్రశాంతం





రంపచోడవరం,మేజర్‌న్యూస్ : తూర్పు, పశ్చిమగోదావరి ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయశాసనమండలి ఎన్నికలు ఏజెన్సీప్రాంతంలో ప్రతిష్టాత్మకమైన పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని రంపచోడవరం సబ్‌కలెక్టర్,శాసనమండలి ఎన్నికల ఏఆర్ఓ కె.ఆర్.కల్పశ్రీ పేర్కొన్నారు. ఈసందర్భంగా సబ్‌కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ చింతూరు డివిజన్, రంపచోడవరం డివిజన్లో 12 పోలింగ్ స్టేషన్లలోప్రశాంతంగాశాసనమండలి ఎన్నికలు నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా 88.70 శాతం పోలింగ్ జరిగిందని ఆమె తెలిపారు.యాటపాక మండలంలో 10ఉపాధ్యాయ ఓట్లుండగా 10మంది ఉపాధ్యాయులు ఓటుహక్కు వినియోగించు కున్నారు. కూనవరం మండలంలో 41మంది ఉపాధ్యాయ ఓట్లు ఉండగా 40 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకు న్నారు. చింతూరు మండలంలో 37మంది ఉపాధ్యాయ ఓట్లుఉండగా 33మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.వి.ఆర్.పురం మండలంలో 23 మంది ఉపాధ్యాయ ఓట్లుండగా 22 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మారేడుమిల్లి మండలంలో 37 మంది ఉపాధ్యాయ ఓట్లుండగా35 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వై.రామవరం మండలం దిగువ ప్రాంతంలో 34 మంది ఉపాధ్యాయుల ఓట్లుండగా 27 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకు న్నారు. వై.రామవరం అప్పర్ పార్ట్‌లో 3 ఉపాధ్యాయ ఓట్లు ఉండగా ముగ్గురు ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అడ్డతీగల మండలంలోని 98 మంది ఉపాధ్యాయ ఓట్లు ఉండగా 85 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.రాజవొమ్మంగి మండలంలో 121మంది ఉపాధ్యాయ ఓట్లుండగా 96మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. గంగవరం మండలంలో 51మంది ఉపాధ్యాయ ఓట్లు ఉండగా 50 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించు కున్నారు. రంపచోడవరం మండలంలో 124 మంది ఉపాధ్యాయులకు ఓట్లు ఉండగా 110మందిఉపాధ్యాయులు ఓటుహక్కు వినియోగించుకున్నారు. దేవీపట్నం మండలంలోని 58 మంది ఉపాధ్యాయ ఓట్లు ఉండగా 54 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకు న్నారని సబ్ కలెక్టర్ తెలిపారు. రంపచోడవరం డివిజన్లోని, చింతూరు డివిజన్లోని మొత్తం 12 పోలింగ్ కేంద్రాలలో 637 ఓట్లకుగాను 565 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, అదేవిధంగా మొత్తం 88.70 శాతం ఓట్లు పోల్ అవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. అదేవిధంగా రంపచోడవరం జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సబ్‌కలెక్టర్ పరిశీలించడం జరిగింది. సబ్ కలెక్టరు వెంటరంపచోడవరంతాసిల్దార్‌రామకృష్ణ,డిప్యూటీ తాసిల్దార్లు సత్యనారాయణ, త్రిమూర్తులు, శ్రీధర్, శివ,ఆర్ఐ. జిలానీ ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతం



ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : ఆత్రేయపురం మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నిక సజావుగా సాగింది. ఎటువంటి అవార్డుచనీయ సంఘటనలు జరగలేదు. 44 ఓట్లకు గాను పోలింగ్ ముగిసే సరికి 43 ఓట్లు పోలయ్యాయి. 96.7% శాతం నమోదయింది.ఈకేంద్రాన్ని తాసిల్దార్ రాజేశ్వర రావు, ఎంపీడీవో వెంకట రామన్ పరిశీలించారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా సీఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఎస్సై ఎస్.రాము సిబ్బంది పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాను, వీఆర్వో పరంజ్యోతి తదితరులు ఉన్నారు.

# పవన్ కృషితో ర్యాంకింగ్‌లలో పంచాయతీలు పరుగు



కాకినాడ,మేజర్‌న్యూస్ : దేశ ప్రజాస్వామిక మనుగడ పంచాయతీ వ్యవస్థ పని తీరని గుర్తించి ఆదిశగా ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషికి నేడు పంచాయతీ రాజ్ వ్యవస్థ ర్యాంకింగ్‌లో పరుగు పెడుతుందని మాజీ సర్పంచ్ అడబాల రత్నప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. స్థానిక స్వపరిపాలన, ఆర్థిక వృద్ధికి శక్తివంతమైన కేంద్రాలుగా పంచాయతీరాజ్ సంస్థలను పునర్మించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 'రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్'ను ఏర్పాటు చేసిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కేంద్ర ప్రాయోజిత పథకాన్ని నాలుగు సంవత్సరాల పాటు అమలు చేస్తుందని అన్నారు. పంచాయతీరాజ్ సంస్థల పాలనా సామర్థ్యాలను అభివృద్ధి చేయడం, అందుబాటులో ఉన్న వనరులను సముచితంగా వినియోగించడం, గ్రామసభలను బలోపేతం చేయడం,పంచాయతీరాజ్‌వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యాన్ని, పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచడం, ఈ – గవర్నెన్స్, ఆధునిక సాంకేతిక ఆధారిత పరిష్కారాలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. ఈ సంస్థ ఇటీవల ప్రకటించిన ర్యాంకులలో గత ఏడాది 25వ స్థానంలో ఉన్న మన రాష్ట్రం నేడు నాలుగో స్థానానికి చేరుకుందని దీనికి ప్రధాన కారణం పవన్ కళ్యాణ్ సమర్థత అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలను ఒకే రోజున పెద్ద ఎత్తున నిర్వహించడంతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన ఘనత పవన్ కళ్యాణ్‌దని అడబాల తెలిపారు.

# కాకినాడలో వేగ జ్యుయలరీ షోరూం శుభారంభం










కాకినాడ,మేజర్‌న్యూస్ : నమ్మకం మరియు నాణ్యతలు ఆభరణాలుగా ఎన్నో ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజల విశ్వాసం చూరగొన్న వేగ జ్యుయలర్స్ గురువారం కాకినాడలోని బాలాజీ చెరువు సమీపంలో తమ 4వ నూతన షోరూం ప్రారంభించినది. ఈ సరికొత్త షోరూంను వేగ జ్యుయలర్స్ ప్రచారకర్త (బ్రాండ్ అంబాసిడర్) ప్రముఖ సినీనటులు నందమూరి బాలకృష్ణ, ప్రముఖ సినీతార సంయుక్త మీనన్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు నుంచి ప్రతి వేడుకకు మన అమ్మాయికి కొనే బంగారం విలువ ఆమె వయసుతోపాటు పెరుగుతూ వస్తుందని, బంగారమంటే ఖర్చుమాత్రమే కాదని అది భవిష్యత్తు తరాలకు సంపద అన్నారు. ఇక్కడ ఒక రకం మోడల్ చూపించమంటే వందల రకాలు చూపిస్తున్నారని ప్రముఖ సినీ నటి సంయుక్త మీనన్ సంతోషంగా అన్నారు. తమ నూతన షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సంస్థ యాజమాన్యం వనమా నవీన్, వనమా సుధాకర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తమ వేగ జ్యుయలర్స్ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన బంగారు ఆభరణములు అందిస్తూ వారి విశ్వాసం పొందినట్లు చెప్పారు.కాకినాడ పట్టణంలో తమ షోరూం ప్రారంభించటం చాల సంతోషంగా ఉంది అన్నారు. నూతన షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా గురువారం నుంచి డిసెంబర్ 12వ తేదీ వరకు ప్రజలకు ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి ఆభరణం పైన విఎ 4.99% నుంచి 11.99% వరకు ఉంటుందని, బిఐఎస్ హాల్ మార్క్ బంగారు ఆభరణాలు మరియు సర్టిఫికేట్ తోటి డైమండ్స్ క్యారట్ ధర రూ.50,999లు మాత్రమేనని వారు తెలిపారు.ఈ ప్రత్యేక ఆఫర్లను వినియోగించుకుని రాబోయే క్రిస్టమస్, న్యూ ఇయర్ మరియు సంక్రాంతి పండుగలను మరియు వివాహాది వేడుకలనుమరింత ఆనందంగా జరుపుకోవాల్సినదిగా తెలియచేసారు. తమ షోరూం నందు సాంప్రదాయ ఆభరణాల నుండి ఆధునిక ఫ్యాషన్ ఆభరణాల వరకు చిన్న కాసు నుంచి భారీ వడ్డాణములు వరకు, ముక్కు పుడక నుంచి ముత్యాల హారాలు వరకు, ఎన్నో రకాల ఉంగరాలు, చెవి దుద్దులు,గాజులు,నక్లేసులు, బ్రాస్‌లెట్స్ మొదలైనవి అన్ని వర్గాలవారికి అనువైనవి అందిస్తున్నాము అన్నారు. వధువు ధరించే ఆభరణాల నుంచి రోజు ధరించే ఫ్యాన్సీ ఆభరణాల వరకు, వివాహాల కోసమైనా లేదా బహుమతిగా ఇవ్వటం కోసమైనా ఇంట్లో జరిగే వేడుక ఏదైనా వేగ తోడుంటే అది మరపురాని మధురానుభూతిని కలకాలం నిలుపుతుందని వారు చెప్పారు.

# షష్టి వేడుకలకు ఆలయాల ముస్తాబు



ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా మండలంలోని స్వామి వారి ఆలయాలలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్ దీపాలు కాంతులు, పందిర్లు వేశారు. శనివారం ఉదయం దర్శనాలు,తీర్థ మహోత్సవాలు నిర్వహించనున్నారు. అదేరోజు సాయంత్రం ఆత్రేయపురం సంతాన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గ్రామోత్సవం అనంతరం కళ్యాణం నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.ఈసందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలుఅన్న సమారాధనలు ఏర్పాటుచేశారు.అలాగే పేరవరం, నార్కెట్‌మిల్లి, ర్యాలీ, అంకంపాలెం తదితర చోట్ల షష్టి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేశారు.



# 'డిజైన్ థింకింగ్ - ఆవిష్కరణలు' అంశంపై రెండు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

అల్లవర,మేజర్‌న్యూస్ : స్థానిక బోనం వెంకట చలమయ్య ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ మరియు కళాశాల ఇన్నోవేషన్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో బోధనా సిబ్బందికి "రూపకల్పన ఆలోచనలు– ఆవిష్కరణలు" అనే అంశంపై రెండు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి విజయవాడ సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన చెందిన ప్రొఫెసర్లు డాక్టర్ గుమ్మడి శ్రీనివాసరావు, డాక్టర్ కె.నాగమల్లేశ్వరరావు రిసోర్స్ పర్సన్స్‌గా హాజరై బోదనా సిబ్బందికి శిక్షణను ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.మహేశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ డాక్టర్ మహేశ్వర్ నేర్చుకోవడం అనేది ఒక నిరంతర ప్రక్రియ అని ప్రక్రియ అని, అది సశాస్త్రీయంగా జరగాలని తెలియజేశారు. ఇన్స్టిట్యూషన్ ఆవిష్కరణల విభాగం కన్వీనర్ డాక్టర్ ఏ.రామకృష్ణ మాట్లాడుతూ రూపకల్పన ఆలోచన అనేది కొత్త ఆవిష్కరణలు తీసుకురావడానికి చాలా ముఖ్యమైన అంశమని తెలియజేశారు. ముందుగా స్వాగత ఉపన్యాసం చేస్తూ వైవి రమణమూర్తి రూపకల్పన ఆలోచనలకు ఇంజనీరింగ్ విద్యార్థులు,అధ్యాపకులు ఒక విశాల దృక్పథంతో ఆలోచన చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ.ప్రవీణ్,డాక్టర్ ఎం.శివకుమార్, డాక్టర్ ఎస్.శ్రీకాంత్, ప్రొఫెసర్ బి.శ్రీనివాస్, డాక్టర్ కె.రాజశేఖర్, డాక్టర్ కె.బి.ఎస్.డి.శర్మ, ప్రొఫెసర్ బి.ఎస్.ఎన్.మూర్తి,ఏ.దుర్గామాధురి, ఎ.వై.ఆర్.వి.ప్రసాద్, పెద్ద సంఖ్యలో వివిధ కళాశాలల నుండి అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన
## తూర్పు - పశ్చిమగోదావరి జిల్లాల
# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్

- **ఆరు జిల్లాల పరిధిలో116 పోలింగ్ కేంద్రాలలో 92.62 శాతం పోలింగ్ నమోదు**
- **తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వెల్లడి**

కాకినాడ, మేజర్‌న్యూస్ : గురువారం ఆరు జిల్లాల పరిధిలో ఉదయం 08 గంటల నుంచి సాయంత్రం 04 గంటల వరకు జరిగిన ఉమ్మడి తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ116 కేంద్రాలలో ఉదయం 8గంటల నుండి ప్రారంభమై సాయంత్రం 04 గంటల వరకు ఎక్కడా ఎటువంటి సంఘటనలకు తావులేకుండా ప్రసాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ ముగిసిందని ఆయన తెలిపారు. కాకినాడ కలెక్టరేట్ లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ఏర్పాటుచేసి ఏఆర్వో ఆధ్వర్యంలో వివిధ పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్ సరళిని నిత్యం పర్యవేక్షించడం జరిగిందన్నారు. కంట్రోల్ రూమ్ నుంచి ప్రతి రెండు గంటలకు ఓటింగ్ శాతం విడుదల చేయడం జరిగిందన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులు కాకినాడ జేఎన్టీయూ డాక్టర్ బీఆర్. అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ వద్ద ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచడం జరుగుతుందని ఆయన అన్నారు. పోలింగ్ సిబ్బంది నుంచి పోలింగ్ సామాగ్రిని తీసుకునేందుకు ప్రత్యేకంగా రిసెప్షన్ కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

**జిల్లాల వారిగా నమోదైన ఓటింగ్ వివరాలు :**

కాకినాడ జిల్లాలో 22 పోలింగ్ కేంద్రాల్లో 3,418 ఓటర్లకు గాను 3,118 మంది ఓటు హక్కు వినియోగించుకోగా ,91.22శాతం పోలింగ్ నమోదైందన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాల్లో 2,990 మంది ఓటర్లకు గాను 2,753 మంది ఓటు హక్కు నియోగించుకోగా, 92.07శాతం పోలింగ్ నమోదైందన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 22 పోలింగ్ కేంద్రాల్లో 3,296 ఓటర్లకు గాను 3,138 మంది ఓటు హక్కు నియమించుకోగా 95.21 శాతం పోలింగ్ నమోదయింది అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 12 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 637 మంది ఓటర్లకు గాను 565మంది ఓటు హక్కు వినియోగించుకోగ 88.70 శాతం పోలింగ్ నమోదైందని ఆయన తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 3,729 ఓటర్లకు 3, 484మంది ఓటు హక్కు వినియోగించుకోగా 93.43 శాతం పోలింగ్ నమోదయిందన్నారు. ఏలూరు జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2,667 ఓటర్లకు గాని 2,444 మంది ఓటు హక్కు నియమించుకోగ 91.64 శాతం పోలింగ్ నమోదయిందన్నారు. మొత్తం ఉమ్మడి తూర్పుగోదావరి–పశ్చిమగోదావరి జిల్లాలో 116 పోలింగ్ కేంద్రాల్లో 16,737 మంది ఓటర్లకు 15, 502 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. మొత్తం 92.62 శాతం పోలింగ్ నమోదు అయినట్లుజిల్లాకలెక్టర్‌షణ్మోహన్ వెల్లడించారు.

# డాక్టర్ ప్రవీణ్‌కు అభినందన వెల్లువ



రామచంద్రపురం,మేజర్‌న్యూస్ : ఏయిడ్స్ నిర్మూలన, అవగాహనలో విశేష కృషి చేసినందుకు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు పొందిన రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి సూపర్ డెంట్ డాక్టర్ ప్రవీణ్ కి పలువురు అభినందనలు తెలిపారు.ముఖ్య అతిథి పారామెడికల్ ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జె.ఏ.సి. జిల్లా ఉపాధ్యక్షులు మాధవరపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ ప్రవీణ్ రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి సూపర్ డెంట్‌గా విశేష కృషి చేశారని, జాతీయ, రాష్ట్ర స్థాయి అనేక అవార్డులు సాధించారని కొనియాడారు. అనేకమంది ప్రజలు ప్రాణాలు కాపాడడంతో పాటు రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి గుర్తింపు తీసుకొచ్చారని మాధవరపు వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విఆర్‌ఓల రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల గౌరవ అధ్యక్షులు మద్దాల బాపూజీ, రిటైర్డ్ డీపీఎంఓలు గొల్లపల్లి కృష్ణ, బిక్కి రవీంద్ర, డి.కృష్ణరావు, ఏరియా ఆసుపత్రి డైరెక్టర్ కాటే సుబ్రహ్మణ్యం, వెల్ల నాగేశ్వరారావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
శుక్రవారం,
6 డిసెంబర్ 2024
2

## కాంపిటీటివ్ ఎగ్జామ్స్ మెటీరియల్ అందజేత



రంపచోడవరం, మేజర్ న్యూస్ : విజయవాడ శ్రీధర్స్ కాలేజీ ఫర్ కోచింగ్ సెంటర్ వారు గత నెలలో నిర్వహించిన పోటీ పరీక్షల ఎంట్రెన్స్ ఎగ్జామ్‌లో రంపచోడవరం గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకు చెందిన 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వారికి ఉచితంగా రూ.రెండు వేలు విలువగల స్టడీ మెటీరియల్‌ను అందించారు. భవిష్యత్తులో విద్యార్థులకు కావలసిన పోటీ పరీక్ష శిక్షణ అందించడానికి కళాశాల తరపున తాము ఎప్పుడు ముందు ఉంటామని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వసుధ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ఎస్.ఆర్.బి. చక్రవర్తి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు

## పెదబాబు ను సత్కరించిన ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** టీడీపీ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బొంతు గంగాధరరావు (పెదబాబు) రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అమరావతిలో ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గణపతి రాఘవులు, అరిగెల బలరామమూర్తి, రవణం రాము, నాగాబత్తుల సుబ్బారావు, దొమ్మేటి వెంకట రామారావు, గంటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### – ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** గిరిజన ప్రాంతంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం సూచించారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని రంపచోడవరం కట్టా సింహాచలం, అసిస్టెంట్ కలెక్టర్ భావన పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్ కేంద్రంలో వివిధ రకాల వైద్య సేవలు ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అన్ని వ్యాధులకు సంబంధించిన వైద్య సేవలు ఈ ఆస్పత్రిలో ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మించే భవన పనులు వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. అదేవిధంగా డయాలసిస్ సెంటర్‌ను పరిశీలించారు. డయాలసిస్ కేంద్రంలో రోజు ఎంతమందికి డయాలసిస్ చేయుచున్నది అదేవిధంగా నెలకు ఎంతమందికి డయాలసిస్ చేయుచున్నది ఆయన ఆరా తీశారు. కిడ్నీ వ్యాధులు ఎందువలన వస్తుంది వైద్యాధికారులను ఆరా తీశారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా నీరు త్రాగకపోవడం వలన అదేవిధంగా ఉప్పు కారం ఎక్కువగా తినటం వలన కిడ్నీలు పాడవుతున్నాయని వైద్యులు ప్రాజెక్ట్ అధికారికి తెలియజేయడం జరిగింది. ప్రతీ రోజు సుమారు ఐదు లీటర్ల నీరు



త్రాగితే ఎవరైనా మంచి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అదేవిధంగా ప్రసూతి శిశు ఆరోగ్య నూతన భవనాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు.ఏరియా ఆసుపత్రికి డ్రైనేజ్ సిస్టం ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు సెప్టిక్ ట్యాంకులు పరిశుభ్రం చేయించాలని ప్రాజెక్ట్ అధికారి దృష్టికి ఆసుపత్రి సూపరింటెండెంట్ తీసుకురాగా వెంటనే ప్రాజెక్ట్ అధికారి స్పందించి డ్రైనేజీ సిస్టం ఏర్పాటుకు అదేవిధంగా సెప్టిక్ ట్యాంక్ పరిశుభ్రం చేయుటకు వెంటనే ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి ప్రాంగణంలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు



అందజేయాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా సికిల్‌సెల్ ఎనీమియా విభాగాన్ని పరిశీలించారు. ఈవిభాగం ద్వారా ఎంతమందికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిగ్రస్తులకు ఉచిత మందులు అందజేయుచున్నది, అదేవిధంగా ఈ ప్రాంతంలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిగ్రస్తులు ఎంత మంది ఉన్నది ఆయన ఆరా తీశారు. అదేవిధంగా ఇన్‌పేషెంట్లకు ఎప్పటికప్పుడు తాజా ఆహారం అందజేయాలన్నారు. అదేవిధంగా ఆస్పత్రి ప్రాంగణం పరిశీలించారు. ప్రాజెక్ట్ అధికారి వెంట ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ టివి.శేషారెడ్డి, డాక్టర్ ప్రేమ్ కుమార్, గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చైతన్య, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపిపి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ ఆదిలక్ష్మి



**కాకినాడ,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మెగా పేరెంట్స్ కమిటీ మీటింగ్ ఈ నెల 7, తారీకున శనివారం ఉదయం తొమ్మిది గంటల నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోనూ జరుగును. ఈ కార్యక్రమంలో భాగంగా త్రిపర్ణ ఆదిలక్ష్మి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్, ఏపీ వారు కాకినాడ రూరల్ కరప మండలం నడకుదురు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నెంబర్ వన్ ను సందర్శించినారు. వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం గురించి వారికి ప్రభుత్వం ఇచ్చే పలు సదుపాయాలు గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులు సామర్థ్యాలను వారికి ఉపాధ్యాయులు కలిగించే భద్రత, రక్షణ గూర్చి అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహణ ఏర్పాట్లు గూర్చి ప్రధానోపాధ్యాయులు వాకాడ వెంకటరమణ (చిన్న మాస్టర్)ని అడిగి తెలుసుకున్నారు. మెగా పేరెంట్స్ మీటింగ్ గ్రాండ్‌గా నిర్వహించాలని సూచించారు. సహాయ ఉపాధ్యాయురాలు కె.విజయలక్ష్మి తయారుచేసిన ఆహ్వాన పత్రికలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ టి.ఎల్.ఎమ్. లను చూసి అభినందించారు, ప్రధానోపాధ్యాయులు, కృషిని కొనియాడారు. విద్యార్థులకు ఆశీస్సులు తెలిపారు.

## తప్పిపోయిన బాలుని తల్లిదండ్రుల వద్దకు చేర్చిన అన్నవరం పోలీసులు

**– కాకినాడ జిల్లా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన బాలుని తల్లిదండ్రులు**



**అన్నవరం, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం, వేములవాడకు చెందిన జవ్వాది హరికృష్ణ అనే వ్యక్తి వారి కుటుంబ సభ్యులతో సహా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి దర్శనం కొరకు బుధవారం రాత్రి అన్నవరం కొండపైకి రాగా వారి వద్ద నుండి సుమారు 3 సంవత్సరాల బాలుడు రాత్రి 10:30 గంటలకు తప్పిపోగా డయల్ 112 కాల్ చేసినారు. అన్నవరం పోలీసువారు తక్షణమే స్పందించి దేవస్థానం మైకు ద్వారా చెప్పించి, అన్నవరం కొండపై ఉన్న వాట్సాప్ గ్రూపుల ద్వారా తప్పిపోయిన బాబును గుర్తించి, వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. పోలీసు వారు తక్షణమే స్పందించిన తీరు పట్ల బాలుని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేసి, అన్నవరం పోలీసులకు, కాకినాడ జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపినారు.

## గొంది పసయ్యకు ఉత్తమ రైతు అవార్డు






**ఎటపాక,మేజర్‌న్యూస్ :** వ్యవసాయ రంగంలో అన్ని రకాల పంటలను పండించి రైతులకు ఆదర్శవంతంగా నిలిచిన అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం రామగోపాలపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల నర్సింగ్ పేట గ్రామానికి చెందిన గొంది పసయ్య అనే రైతు మంగళవారం ఢిల్లీ లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శరత్ పవర్ చేతుల మీదుగా ఉత్తమ రైతు అవార్డు ను అందుకోవడం జరిగింది. ఉత్తమ రైతు అవార్డు ను అందుకున్న గొంది పాసయ్య వ్యవసాయ రంగంలో ఎన్ని రకాల పంటలు ఉన్నాయో అన్ని రకాల పండించి ఎంతోమంది రైతులకు ఆదర్శంగా నిలిచాడని, రైతే దేశానికి వెన్నుముకని, రైతు లేకపోతే దేశం లేదని, అలాంటి రైతుకు ఉత్తమ రైతు అవార్డు ఇవ్వడం అనందంగా ఉందని, అది ఒక మారుమూల గ్రామానికి చెందిన రైతుకు అవార్డు ఇవ్వడం పట్ల పలువురు ప్రశంసల వర్షాన్ని కురిపించారు.

## నేడే లయన్స్ బస్ షెల్టర్ ప్రారంభం




**రాజమండ్రి, మేజర్ న్యూస్ :** లైన్స్ క్లబ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో సుమారు రెండు లక్షల రూపాయలు వ్యయంతో స్థానిక నందం గనిరాజు (ఆనంద్ రీజన్సీ సమీపాన) సెంటర్‌లో నిర్మించిన లయన్స్ క్లబ్ బస్ షెల్టర్ ను శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు గుప్త తెలిపారు. ఈ బస్సు షెల్టర్ ను గొల్లపూడి వీరాస్వామి సన్స్ పబ్లిషర్ అధినేత గొల్లపూడి రమణమూర్తి ఆర్థిక సౌజన్యంతో నిర్మించామని తెలిపారు. ముఖ్యఅతిథిగా లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈ.వి.వి.ఈశ్వర్ కుమార్, గౌరవ అతిథిగా నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్, ప్రాజెక్ట్ చైర్మన్ గ్రంధి వెంకటేశ్వరరావు, ప్రత్యేక ఆహ్వానితులు రీజనల్ చైర్ పర్సన్ ముదునూరు వాణిశ్రీ, జోన్ చైర్ పర్సన్ తుమ్మిడి అరుణ్ కుమార్ లు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. అందరూ పాల్గొని ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా గుప్త విజ్ఞప్తి చేశారు.

## ఐక్య క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** మాచవరం తాటికాయల చెరువు మందిరములో యునైటెడ్ పాస్టర్లు ఫెలోషిప్ ఆధ్వర్యంలో జరిగిన ఐక్య క్రిస్మస్ వేడుకల్లో పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ముఖ్య అతిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా క్రిస్మస్ వేడుకలో పాల్గొనడం సంతోసంగా ఉందన్నారు. పి.గన్నినవరం యోజకవర్గంలో నాలుగు మండలలో కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి కృషి చెస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ను సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు, మైపాల తాతాజీలను శాలువా, పూలగుచ్చంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ డా. డానియల్ పాల్, జిల్లా సెక్రటరీ డా. ధనరాజ్ చికిలే, రీజనల్ చైర్మన్ రెవ. యు.ప్రశాంత్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ రెవ. సిహెచ్. కరుణాకర్, ఏయుఎఫ్ అధ్యక్షులు, రెవ. ఎస్.లాజరస్, సెక్రటరీ డా.బి.ఆర్.విలియమ్స్, ట్రెజరర్ డా.కె.విజయకుమార,వైస్ ప్రెసిడెంట్ రెవ. సిహెచ్.కృపపాల్, జా.సెక్రటరీ రెవ. ఎన్.యేసురత్నం,మీడియా సెల్ పాస్టర్ కుసుమ రత్నం తదితరులు పాల్గొన్నారు.


## నేటి నుండి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాల్లో నేటి నుండి జరగనున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ టి.రాజేశ్వరరావు కోరారు. దీనిపై గురు వారం తాసిల్దార్ కార్యాలయంలో వీఆర్వోలుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు, ప్రతి ఒక్కరు సమన్వయతో వ్యవహరించి సదస్సులను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాను, వీఆర్వోలు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

అంబాజీపేట, మేజర్ న్యూస్ : పశుసంవర్ధక శాఖ రాష్ట్రీయ గోకుల్



మిషన్ వారి ఆధ్వర్యంలో మండలపరిధి గంగలకుర్రు గ్రామంలో ఉచిత పశు వైద్య గర్భకోసవ్యాధుల శిబిరము నిర్వహించారు. ఈ శిబిరమును జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ వెంకట్రావు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 200 పశువులకు పశు వైద్యము రోగ నిరోధక టీకాలు మరియు ఎదకురాని పశువులకు, తిరగ పొర్లిన పశువులకు గర్భకోశ వ్యాధులను పరీక్షించి పశు వైద్యము అందించినారు. జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ రైతులు సెక్స్ స్ట్రార్టెడ్ సెమెన్ ఉపయోగించుకుని పెయ్యి దూడలు జన్మించే విధంగా వినియోగించుకోవాలని అన్నారు. పి.గన్నవరం సంచాలకులు డాక్టర్ విజయ రెడ్డి మాట్లాడుతూ ఇది పశువులు ఎదకు వచ్చేందుకు మంచి సమయము కావున తమ పశువులకు ఎదకు వచ్చే విధంగా ఇంజక్షన్ చేయించుకొని లవణ మిశ్రమాన్ని, మందులను వాడి సరైన సమయంలో ఎదకు వచ్చే విధంగా శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. మూడు నెలల నుండి 9 నెలలలోపు ఆడ దూడలకు బ్రూసిల్లోసిస్ వ్యాధి రాకుండా వ్యాక్సిన్ వేయించుకోవాలని తెలియజేసినారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ చీకట్ల నారాయణమూర్తి, సహాయ సంచాలకులు కొత్తపేట డాక్టర్ శ్రీనివాస్, పుల్లేటికుర్రు డాక్టర్ దీపిక, ముక్కామల పశు వైద్యులు, మండల పశు వైద్యాధికపశువైద్య సహాయకులు పాల్గొని పశు వైద్యం అందించినారూరి డాక్టర్ రాజేంద్రప్రసాద్, మొబైల్ వెటర్నరీ అంబులెన్స్ సిబ్బంది,

## రాజవరం రజకుల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే బండారు



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో రజకులపై దాడులు పెరిగాయని ఇటువంటి దాడులను వెంటనే అరికట్టాలని రజక చైతన్య సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కాకినాడ రామారావు డిమాండ్ చేశారు. గురువారం రావులపాలెం విచ్చేసిన ఆయనను కొత్తపేట నియోజకవర్గ రజక సేవా సంస్థ సభ్యులు కలిసి రాజవరం గ్రామంలో రజకులు ఏర్పాటు చేసుకున్న షెడ్‌ను తొలగించిన సంఘటనపై వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజవరంలో గ్రామంలో శ్రీ కనకదుర్గ వాషర్‌మెన్ కోపరేటివ్ సొసైటీ (రజక సంఘ సభ్యులు) ఆధ్వర్యంలో సుమారు 20 సంవత్సరాలుగా ఒక షెడ్డును నిర్మించుకుని ప్రతి ఏటా గణపతి నవరాత్రులు నిర్వహిస్తూన్నారని అయితే ఆ షెడ్డును గ్రామ సర్పంచ్ ఏవిధమైన సమాచారం ఇవ్వకుండా అన్యాయంగా జెసిబి యంత్రాలతో తొలగించి ధ్వంసం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వగృహంలో ఆయనను కలిసి రాజవరంలో రజకులకు జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు గ్రామ సర్పంచ్ తో ఫోన్లో మాట్లాడి రజకులకు చెందిన షెడ్డును తొలగించిన సంఘటనపై ఆరా తీశారు. వెంటనే రజకులకు చెందిన షెడ్డును యధావిధిగా నిర్మాణం చేపట్టాలని ఆయన సర్పంచ్‌కి సూచించారు. షెడ్డు నిర్మాణం వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకుంటానని రజక సంఘం పెద్దలకు ఆయన హామీ ఇచ్చారు. గ్రామాల్లో అన్ని కులాలవారు కలిసిమెలిసి ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా రజక సంఘ పెద్దలు ఎమ్మెల్యే సత్యానందరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ రజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెరవలి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎరుకొండ గణేష్, మండల రజక సంఘం అధ్యక్షుడు మాగాపు విజయ్ కుమార్, రాజవరం రజక సంఘ అధ్యక్షుడు నరమామిడి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మేడపాటి దుర్గాప్రసాద్, కోశాధికారి నరమామిడి శ్రీనివాస్, మేడపాటి దుర్గారావు, నరమామిడి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 07న జిల్లా అంతటా జరిగే మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలను విజయవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుతున్న పాఠశాలల్లో వసతులు, విద్యాబోధనను మెరుగుపరిచే నిమిత్తం ఈ నెల 7న నిర్వహిస్తున్న మెగా పేరెంట్-టీచర్స్ సమావేశాల్లో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు.

మెగా పేరెంట్-టీచర్స్ సమావేశాల నిర్వహణ ఏర్పాట్లపై గురువారం అమరావతి నుంచి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక కమిషనర్ కోనా శశిధర్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. విద్యాశాఖ అధికారులతో కలిసి హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మీడియా ప్రతినిధులు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనలో నాణ్యతను పెంచడంతోపాటు మెరుగైన వసతులు కల్పించే లక్ష్యంతో ఈనెల 7న అన్ని ప్రభుత్వ పాఠశాలలోనూ తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 933 ప్రైమరీ పాఠశాలలు, అప్పర్ ప్రైమరీ 94, హైస్కూలు 253 మొత్తం 1,280 పాఠశాలల్లో ఈ సమావేశాలు నిర్వహించడానికి ఇప్పటికే పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులందరికీ ఆహ్వాన పత్రికలు పంపించడం జరిగిందన్నారు. ఈ సమావేశాలు సక్రమంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు సూచించిన సలహాలు, సూచనలు మేరకు తమ పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉన్న పాఠశాలకు సంబంధించి భవిష్యత్తులో అవసరమైన విధి విధానాలు రూపకల్పనకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందన్నారు. ఇది ఒక మంచి అవకాశంమని తప్పనిసరిగా తల్లిదండ్రు లు ఈ సదస్సులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోరారు. తమ పిల్లల సమగ్ర వివరాలతో కూడిన ప్రోగ్రాస్ కార్డులను తల్లిదండ్రులకు ఈ సందర్భంగా అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రత్యేకంగా జిల్లాలో 35 పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య సమాచారంతో కూడిన కార్డులు కూడా పంపిణీ చేయనున్న ఉన్నారు. జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున అధికారులు ఈ సమావేశాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి పటిష్టంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపరచాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు స్పష్టం చేశారు.వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా విద్యాశాఖ అధికారి పీ.రమేశ్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో నివసించే అందరి సంక్షేమం రోటరీ ఆశయం

**– రోటరీ చేయూత భవన్ ప్రధాన దాత నేతి నాగేశ్వరరావు**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు అందరితో కలిసి కమ్యూనిటీ లంచ్ పేరిట నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం విజయవంతం అవ్వడమే కాక చిన్నారుల ముఖాలలో ఆనందాలను గుర్తించామని చేయూత సంస్థ వ్యవస్థాపకులు విద్యావేత్త డాక్టర్ ఎం.రవి కుమార్ అన్నారు. రోటరీ చేయూత భవన ప్రాంగణంలో చేయూత మహిళా విభాగ ఆధ్వర్యంలో కమ్యూనిటీ లంచ్ కార్యక్రమాన్ని రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సీనియర్ సభ్యులు రోటరీ చేయూత భవన్ ప్రధాన దాత నేతి నాగేశ్వరరావు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ చేయూత సంస్థ ఆద్వర్యంలో చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాల వల్ల పిల్లలో మానసిక ధైర్యంతో పాటు అందరూ మాకు అండగా వున్నారన్న భావన వారిలో కలుగుతుందన్నారు. కమ్యునిటీ లంచ్ పేరిట నిర్వహించే విందు కార్యక్రమంలో మహిళామణులు స్వయంగా పాల్గొని పిల్లలకు భోజనం తినిపించడమనే వేడుక పిల్లలమనసులో శాస్వితంగా నిలిచిపోతుందన్నారు. రోటరీ ఎల్లప్పుడు సమాజంలో నివసించే అందరి సంక్షేమంగురించి ఆలోచిస్తుందనడానికి ఇదోక చక్కని నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా పిల్లలందరికీ స్వయంగా అమ్మగా మారి ప్రేమతో భోజనం తినిపించడం తల్లిదండ్రులు లేదన్న భావన వారిలో కనిపించకపోవడం విశేషం ఆప్యాయంగా మరియు ఆనందంగా భోజనాన్ని స్వీకరించారు గోరుముద్దుల ద్వారా మహిళలందరూ తమ సొంత పిల్లలకు మాదిరిగానే భోజనం తినిపించడం ఆహ్వానితులందరిలోనూ ఆశ్చర్యంతో పాటు పిల్లల పట్ల ఉన్న ప్రేమ భావాన్ని వ్యక్తం చేశారు చేయూత కాకినాడ జిల్లా అధ్యక్షురాలు సురభి శారద స్వీయ పర్యవేక్షణలో భారీ సంఖ్యలో మహిళలు తల్లులుగా మారి పిల్లలకు తమ చేతులుగా చేతులమీదుగా భోజనాన్ని తినిపించారు.చేయూత సంస్థ కార్యదర్శి ఆలీమ్ మాట్లాడుతూ బాధపడుతున్న పిల్లలకు ప్రతినెలా పౌష్టిక ఆహార కిట్లను క్రమం తప్పకుండా అందిస్తున్నామని అన్నారు. తమ సంస్థలో ఆశ్రయం పొందుతున్న విద్యార్థులతో పాటు మరో 60 మంది బాలబాలికలకు కమ్యూనిటీ లంచ్ పేరిట విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాము ఈ పిల్లలకు అన్ని విధాల ఆదుకుంటూ ఎప్పటికప్పుడు వైద్య సేవలతో పాటు క్రమం తప్పకుండా విద్యాసేవలను కూడా అందిస్తున్నామని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలనే తమ లక్ష్యమన్నారు. చేయూత కాకినాడ జిల్లా అధ్యక్షురాలు సురభి శారద మాట్లాడుతూ ఈ పిల్లలకు అన్నం తినిపిస్తున్నప్పుడు ఎంతో ఉద్వేగానికి లోనయ్యామని కుటుంబం లేని పిల్లలకు చేయూత ఆశ్రయం కల్పించడం గొప్ప విషయమని చెప్పారు తమ ఇంటి పిల్లలకు ఏ విధంగా చూసుకుంటామో అదేవిధంగా ఇక్కడ కూడా చేయడం జరిగిందని, ఇటువంటి అవకాశం రావడం అదృష్టంగా భావిస్తూ అటువంటి పిల్లలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ప్రకటించారు. కార్యక్రమంలో రోటరీ బ్లడ్ బ్యాంకు చైర్మన్ ఉదయభాను కార్యదర్శి నల్లమిల్లి మాచారెడ్డి, చేయూత సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# హుండీల పరకామణి లెక్కింపు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** శ్రీ సామర్లకోట కుమారరామ భీమేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం భక్తులు కానుకలు లెక్కింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నారాయణ సేవా సంఘం ద్వారా సుమారు వందమంది సేవకులతో లెక్కింపు కార్యక్రమం మొదలుపెట్టారు.

ఉత్సవ కమిటీ చైర్మన్ కంటే జగదీష్ మోహన్ బాబు, ఆలయ కార్య నిర్వహణ అధికారి బల్లనీలకంఠం పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు కొన సాగుతుంది అని ఆలయ ఈవో తెలిపారు. హుండీల మొత్తం ఆదాయం సాయంత్రం వెలువడే అవకాశం ఉందని ఉత్సవ కమిటీ చైర్మన్ కంటే జగదీష్ మోహన్ బాబు తెలియజేశారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు



**పెరవలి, మేజర్ న్యూస్ :** అన్నవరప్పాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో డిసెంబర్ 5వ తేదీ గురువారం దేవాదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జి.సత్య వరప్రసాద్ తనిఖీదారు వారి పర్యవేక్షణలో 38 రోజులకు గాను హుండీలు లెక్కింపు జరపగా ప్రధాన హుండీల ద్వారా రూ 4,39,720 లు అన్నదాన హుండీ ద్వారా రూ 7,275 లు వెరసి రూ 4,46,995 లు ఆదాయం సమకూరినది. విదేశీ కరెన్సీ వెండి బంగారము వచ్చి ఉండలేదని ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాలు రాధాకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 7వ తేదీ జిల్లాలో నిర్వహిస్తున్న
# మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలను విజయవంతం చేయాలి

**– జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ పండుగ వాతావరణంలో నిర్వహించేందుకుప్రత్యేకకార్యాచరణ రూపొందించామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. నెల 7న నిర్వహిస్తున్న మెగా పేరెంట్-టీచర్స్ సమావేశాల్లో పాల్గొని విజయవంతం చేయాలని గురువారం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుతున్న పాఠశాలల్లో వసతులు, విద్యాబోధనను మెరుగుపరిచే నిమిత్తం ఈ మెగా పేరెంట్-టీచర్స్ సమావేశాలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనలో నాణ్యతను పెంచడంతోపాటు మెరుగైన వసతులు కల్పించే లక్ష్యంతో ఈనెల 7న అన్ని ప్రభుత్వ పాఠశాలలోనూ తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 987 ప్రభుత్వ పాఠశాలలకు గాను, ఇందులో 714 ప్రైమరీ పాఠశాలలు, 72 అప్పర్ ప్రైమరీ, 201, హైస్కూలు ఉన్నాయన్నారు. మొత్తం 987 పాఠశాల ల్లోను పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశాలు నిర్వహించడానికి ఇప్పటికే పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులందరికీ ఆహ్వాన పత్రికలు పంపించడం జరిగిందన్నారు. ఈ సమావేశాలు సక్రమంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు సూచించిన



సలహాలు, సూచనలు మేరకు తమ పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉన్న పాఠశాలకు సంబంధించి భవిష్యత్తులో అవసరమైన విధి విధానాలు రూపకల్పనకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందన్నారు. ఇది ఒక మంచి అవకాశమని తప్పనిసరిగా తల్లిదండ్రు లు ఈ సదస్సులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోరారు. తమ పిల్లల సమగ్ర వివరాలతో కూడిన ప్రోగ్రాస్ కార్డులను తల్లిదండ్రులకు ఈ సందర్భంగా అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రత్యేకంగా జిల్లాలో విద్యార్థులందరికీ ఆరోగ్య సమాచారంతో కూడిన కార్డులు కూడా పంపిణీ చేస్తారన్నారు. జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున అధికారులు ఈ సమావేశాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి పటిష్టంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపరచాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

– కార్యక్రమంలో భాగంగా:ఉదయం 9 నుంచి 9.30 తల్లితండ్రులు, పూర్వ విద్యార్థులు, అతిధులను విద్యార్థులు, ఉపాధ్యాయులు ద్వారం వద్ద ఉండి స్వాగతం పలుకుతారు. ఆయా తరగతి గదుల్లో విద్యార్థులు, తల్లితండ్రులు సమావేశమవుతారు. ఉపాధ్యాయులు ఒక్కో విద్యార్థి హెూలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టును చదివి వినిపిస్తారు. దీనికోసం ప్రత్యేకంగా టేబుల్, కుర్చీని ఏర్పాటు చేస్తున్నారు. తల్లితండ్రులకు రంగోళి, టగ్ ఆఫ్ వార్ పోటీలను వారే నిర్వహిస్తారు. పాఠశాల మైదానంలో సంయుక్త సమావేశాన్ని జరుపుతారు. ఎస్ఎంసీ సభ్యులు వేదికపైకి ఆహ్వానించి, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు స్కూల్ ప్రోగ్రెస్ రిపోర్టును వివరిస్తారు. పాఠశాల సాధించిన ఘనత, భవిష్యత్ లక్ష్యాలను తెలియజేస్తారు. అనంతరం సైబర్ క్రైమ్ గురించి ఉపాధ్యాయులు లేదా మహిళా పోలీస్ అవగాహన కల్పిస్తారు. ఉన్నత స్థానం సాధించిన పాఠశాల పూర్వ విద్యార్థులు, తమ విజయ గాథలను తెలియజేస్తారు. కార్యక్రమానికి హాజరైన ఇద్దరు అతిధులు ప్రసంగం, తదుపరి పాఠశాల అభివృద్ధిపై తల్లితండ్రులు, పూర్వ విద్యార్థుల నుంచి అభిప్రాయాలను, సలహాలను స్వీకరిస్తారు. తదుపరి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం.. విద్యార్థులకు, తల్లితండ్రులకు, అతిధులకు, పూర్వ విద్యార్థులకు శుభ దిన భోజనం ప్రారంభమవుతుంది.

## తప్పిపోయిన బాలుని తల్లిదండ్రుల వద్దకు చేర్చిన అన్నవరం పోలీసులు

**– కాకినాడ జిల్లా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన బాలుని తల్లిదండ్రులు**



**అన్నవరం, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం, వేములవాడకు చెందిన జవ్వాది హరికృష్ణ అనే వ్యక్తి వారి కుటుంబ సభ్యులతో సహా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దర్శనం కొరకు బుధవారం రాత్రి అన్నవరం కొండపైకి రాగా వారి వద్ద నుండి సుమారు 3 సంవత్సరాల బాలుడు రాత్రి 10:30 గంటలకు తప్పిపోగా డయల్ 112 కాల్ చేసినారు. అన్నవరం పోలీసు వారు తక్షణమే స్పందించి దేవస్థానం మైకు ద్వారా చెప్పించి, అన్నవరం కొండపై ఉన్న వాట్సప్ గ్రూపుల ద్వారా తప్పిపోయిన బాబును గుర్తించి,వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది.పోలీసు వారు తక్షణమే స్పందించిన తీరు పట్ల బాలుని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేసి, అన్నవరం పోలీసులకు, కాకినాడ జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.

## బ్యాంకు రుణాలపై
## చిరు వ్యాపారస్తులకు అవగాహన



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మున్సిపాలిటీలోని మెప్మా ఆధ్వర్యంలో "స్వనిదీ బి స్వభీమాన్ భి" కార్యక్రమం జరిగింది. దీనిలో పెద్ద సంఖ్యలో వీధి వ్యాపారులు పాల్గొన్నారు. మెప్మా సిటీ మిషన్ మేనేజర్ సయ్యద్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తీసుకున్న రుణాలు చిరు వ్యాపారస్తులు అందరూ సద్వినియోగం చేసుకుని సకాలంలో తిరిగి చెల్లించాలన్నారు. అలా చేసినపుడు బ్యాంకులనుంచి మరింత ప్రోత్సాహం లభిస్తుందన్నారు. రుణాలు సరిగ్గా చెల్లించని వారికి మరి ఏ ఇతర బ్యాంకులలో కూడా రుణాలు మంజూరు కావని, కాబట్టి బ్యాంకు ఖాతాలు ఎన్పిఏ అవ్వకుండా చూసుకోవాలని సూచించారు. అలాగే "ప్రధానమంత్రి శ్రమ యోగి మందన్" పథకంలో చిరు వ్యాపారస్తులు అందరూ భాగస్వామ్యులు అయి పెన్షన్ స్కీం ద్వారా పెన్షన్ పొందాలి అని వ్యాపారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ మేనేజర్ సీతారామ, యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎం కృష్ణమోహన్, సిఓ లు, ఆర్పిలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



పిఠాపురం, మేజర్ న్యూస్ : ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ గురువారం ప్రశాంతంగా ముగిసింది. పిఠాపురం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఉదయం 7 గం నుంచి 4గం వరకు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియను ఎన్నికల అబ్జర్వర్ హర్షవర్ధన్, కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, డిఎస్పి రఘువీర్ విష్ణు లు పరిశీలించారు. మండలంలో 200 ఓటర్లకు గాను 184 మంది ఓటు హక్కుని వినియోగించుకున్నారు. 92శాతం పోలింగ్ నమోదు అయ్యినట్టు ఎన్నికల అధికారిణి పి సంధ్య తెలిపారు. యుపిహెచ్సి మంగాయమ్మరావు పేట వైద్యులు వినయ్ కుమార్ ఆధ్వర్యంలో... ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ముత్యాలవారిపాలెంలో
## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ పున ప్రతిష్ట

**– పాల్గొన్న మంత్రి దుర్గేష్**
**– జనసేన సమన్వయకర్త బివిఎస్ఎన్ ప్రసాద్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం, పెరవలి మండలం, ముత్యాలవారిపాలెం గ్రామంలో డిసెంబర్ 5వ తేదీ గురువారం శ్రీ వల్లి దేవసేన సమేత కళ్యాణ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం పునః ప్రారంభ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ మరియు నిడదవోలు నియోజకవర్గం జనసేన సమన్వయకర్త బివిఎస్ఎన్ ప్రసాద్ లు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తదుపరి నిడదవోలు నియోజకవర్గం, పెరవలి మండలం, కానూరు అగ్రహారం గ్రామంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ మరియు జనసేన సమన్వయకర్త బివిఎస్ఎన్ ప్రసాద్ ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పెద్దాపురంలో ప్రశాంతంగా ముగిసాయి. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అధికార యంత్రాంగం పగడ్బందీగా ఏర్పాట్లు చేసింది. పోలింగ్ ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించగా, పెద్దాపురంలో 156 ఓట్లకు గాను 141 ఓట్లు పొలైనట్లు అధికారులు వెల్లడించారు. పెద్దాపురం ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని అసిస్టెంట్ ఎన్నికల నిర్వహణ అధికారి మరియు ఆర్డీఓ శ్రీరమణి పరిశీలించారు. పోలింగ్ సరళిని, ఏర్పాట్లును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పి శ్రీహరిరాజు ఆదేశాల మేరకు సిఐ టి.క్రాంతికుమార్, ఎస్సై మౌనికలు బందోబస్తు పర్యవేక్షించారు.

## సముద్రంలో వేసిన పైప్‌లైన్ తక్షణమే తొలగించాలి

**– రోడ్డుపై ధర్నాకు దిగిన మత్స్యకారులు**



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** సెజ్ పరిశ్రమకు సంబంధించి కోనపపేట గ్రామంలో సముద్రంలోకి సుమారు మూడు కిలోమీటర్ల మేర వేస్ట్ వాటర్ వెళ్లేందుకు పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. అందువల్ల మత్స్యకారులకు మత్స్య సంపద కనుమరుగైంది. గ్రామంలో గతంతో పోలిస్తే ప్రస్తుతం వేట వెళ్లినవారికి ఈ పైప్‌లైన్ వల్ల వేటపడడం లేదని, తీవ్ర నష్టం వాటిల్లుతుందని మత్స్యకారులు వాపోయారు. తక్షణమే పైపులైన్ తొలగించి మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పడాలని వాళ్లు కోరారు. లేనిపక్షంలో మత్స్యకారుల పలు డిమాండ్లను నెరవేర్చాలంటూ వాళ్లు కోరారు. వీళ్ళకి మద్దతుగా మాజీ శాసనసభ్యులు ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ పాల్గొన్నారు. వీళ్ళ కంప్లెయింట్లను ఆర్డిఓ వచ్చి రాసుకున్నారు.

# నేలల సంరక్షణ అందరి బాధ్యత

**– ఎఫ్‌టిసి డిడి వి.వి.ఎస్.శ్రీహరి**



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రకృతి సమతుల్యత పాటించడం ద్వారా నేలల సంరక్షణ సాధ్యమవుతుందని పెద్దాపురం ఎఫ్‌టిసి డిడి వి.వి.ఎస్.శ్రీహరి, మండల వ్యవసాయాధికారి కె.సంజయ్ కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని కట్టమూరు గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద ప్రపంచ నేలల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ నేలను సంరక్షించుకోవడం ద్వారా మానవ మనుగడ సాధ్యపడుతుందని పేర్కొన్నారు. నేలల సంరక్షణకు వానపాముల పెంపకం ద్వారా భూసారం పెంచుకోవచ్చునన్నారు. రసాయనిక ఎరువులు, ప్లాస్టిక్ వినియోగంతో ఆహారం కలుషితంతో పాటు జీవ రాశులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌టిసి ఏఓ దవులూరి సంజీవ్, ఏఇఓ రాగ స్రవంతి, విఏఏలు అమృతవర్షిణి, విజయదుర్గ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్వా రైతులు సాధికారతకై వాటర్‌బేస్ ఆధ్వర్యంలో ఆక్వామీట్స్



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:** ఆక్వా రైతులలో అవగాహనను పెంపొందించడానికి, సుస్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడానికి వాటర్‌బేస్ దేశవ్యాప్తంగా ఆక్వామీట్స్ నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి దుర్గాప్రసాద్ చెప్పారు. కళింగపేటలోని ఎస్ హెచ్ కే ఆక్వా ఫీడ్స్ వద్ద జరిగిన ఆక్వామీట్‌లో ఆయన మాట్లాడుతూ భారతదేశ ఆక్వాకల్చర్ రంగం, ముఖ్యంగా రొయ్యల పెంపకం ఇటీవలి సంవత్సరాలలో చెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించిందన్నారు. వీటన్నింటికి ఆధారమైన, పర్యావరణం, వనరులు సమాజం పట్ల ఆక్వా రైతులు శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కొవటానికి, వాటర్‌బేస్ ఆక్వామీట్స్ అనేవి రొయ్యల రైతులకు మంచి యాజమాన్య పద్ధతులు మరియు సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఉద్దేశించినవన్నారు. ఈ కార్యక్రమాలు రైతులకు రొయ్యల వ్యాధి నివారణ చర్యలు పాటించి దిగుబడిని పెంచడం మరియు పర్యావరణాన్ని కాపాడుతూ, ఆక్వాకల్చర్ పెరుగుదల మరియు సుస్థిరత్వం మధ్య సమతుల్యతను పెంపొందించే పద్ధతులను వివరిస్తున్నాయన్నారు.

ఆక్వామీట్స్‌లలో రైతులు వారి ఆలోచనలను పంచుకోవడమే కాకుండా, నిపుణుల నుండి కూడా సలహాలను పొందవచ్చునని, రొయ్యల పెంపకంలో సరికొత్త సాంకేతిక పద్ధతులు తెలుసుకోవచ్చునన్నారు. ఆక్వామీట్ లలో సుస్థిరత మరియు సరైన యాజమాన్య పద్ధతులు అనేవి ప్రధాన అంశాలుగా ఉన్నాయనీ, ఆరోగ్యకరమైన రొయ్యల పెరుగుదల అనేది చెరువును సరైన రీతిలో సిద్ధం చేయడంపై ఆధారపడి ఉంటుందనీ, ఆక్వామీట్స్ చెరువు తయారి, నీటి నాణ్యతను కాపాడటం మరియు ఉపయోగకరమైన బ్యాక్టీరియా పెంపొందించడం వంటి మెరుగైన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం ద్వారా సుస్థిరమైన ఆక్వాకల్చర్‌కు పునాది వేస్తుందని చెప్పారు.

## బోర్నగూడెంలో పులి పాదముద్రలపై ఫారెస్ట్ అధికారులు విచారణ



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని బోర్నగూడెం అటవీ ప్రాంతంలో పులి పాదముద్రలు ఉన్నాయన్న వదంతుల పై స్థానిక ఫారెస్ట్ రేంజ్ అధికారి గుమ్మడి ఉషారాణి బుధవారం రాత్రి బోర్నగూడెం గ్రామస్థలను విచారించారు. పులినిఎవరైనా చూశారా అనే కోణంలో గ్రామస్తులను, ఉపాధి కూలీలను ప్రశ్నించారు. జంతువు పాదములు తప్ప పులిని ఏ ఒక్కరుచూడలేదని అధికారులకు గ్రామస్తులు వివరించారు. ఈ మేరకు గురువారం ఉదయం ఫారెస్ట్ అధికారులు బోర్నగూడెం అటవీ ప్రాంతంలో జంతువు పాదముద్రలు పరిశీలించారు. పెద్ద పెద్ద అడుగులతో ఉన్న జంతువు మంగళవారం గొబ్బిలిమడుగు అటవీ ప్రాంతంలో ఉన్న జంతువు పాద ముద్రలు ఒకేలా ఉండడంతో జంతువు సోమవారం రాత్రి మిర్యాల వీధి లొద్దు మీదుగా బోర్నగూడెం ఎనుక నుండి గ్రామ శివారుటేక్ ప్లాంటేషన్ వరకు వచ్చి తిరిగి కోనలోవ లొద్దు మీదగా గొబ్బిలిమడుగు అటవీ ప్రాంతంలోకి వెళ్లినట్లు ఫారెస్ట్ అధికారులు అభిప్రాయ పడ్డారు. మంగళవారం ఉదయం, సాయంత్రం గొబ్బిలమడుగు గ్రామానికి చెందిన వ్యక్తికి గొబ్బిలమడుగు ధోనెలపాలెం రహదారి మధ్యలో కనిపించిన జంతువే సోమవారం రాత్రి బోర్నగూడెం అటవీ ప్రాంతంలో సంచరించి ఉంటుందన్నారు.జంతువు కదలికలు కనిపించినట్లయితే ట్రాప్ కెమెరా ఏర్పాటు చేయనున్నట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి ఉషా రాణి తెలిపారు. ఆయా గ్రామాలకు చెందినప్రజలు అప్రమత్తంగా ఉండాలనికొన్ని రోజుల పాటు అడవిలోకి ఒంటరిగా పశువులను తోలుకొని వెల్లరాదని హెచ్చరించారు. ఎఫ్ ఎస్ ఓ బాలాజీ, ఫారెస్ట్ సిబ్బంది ఉన్నారు.

## రాజమండ్రీ అర్బన్ పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు కె.హర్షవర్ధన్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఉమ్మడి తూర్పు- పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి రాజమండ్రీ అర్బన్ పోలింగ్ కేంద్రం లో ఓటింగ్ ప్రక్రియను తూర్పు -పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కె.హర్షవర్ధన్ పరిశీలించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్లు పోలైన బ్యాలెట్ బాక్సు లను భద్రపరిచేందుకు సిద్ధం చేసిన మధ్యంతర స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ వద్ద చేపట్టిన ఏర్పాట్లను ఆర్డీవో లు ఆర్ కృష్ణ నాయక్ , రాణి సుస్మిత లు పరిశీలకులకు వివరించారు. అంతకు ముందు కలక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి/ జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి కలిసి జిల్లా వ్యాప్తంగా 20 పోలింగ్ కేంద్రాలలో జరిగిన పోలింగ్ వివరాలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జెసి చిన్న రాముడు, డి ఆర్వో టి సీతారామ మూర్తి లు ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన వివరించారు. పోలింగ్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత ఆయా బ్యాలెట్ బాక్సు లను భద్రత మధ్య ఆర్ట్స్ కళాశాల కు తీసుకుని రావడం జరుగుతుంది అని పేర్కొన్నారు. తదుపరి ఇక్కడ ఏర్పాటు చేసిన రిసీప్షన్ కేంద్రము లో స్టాట్యూటరీ, నాన్ స్టాట్యు టరీ ఫారాలను సేకరించి మధ్యంతర స్ట్రాంగ్ రూములో భద్ర పరచనున్నట్లు తెలియ చేశారు. తదుపరి వాటిని కాకినాడ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ కు పంపనున్నట్లు పేర్కొన్నారు.

# జిల్లాలో ఈ నెల 6 నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు

**– జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సుల నిర్వాహణకు ఆదేశాలు జారీచేసిందని, జిల్లాలో ఈ నెల 06వ తేదీ నుంచి జనవరి 08వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశించారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

జిల్లాలో సక్రమంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు జిల్లా అధికారులకు, నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ నెల 06 నుంచి జనవరి 08 వరకు జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని భూ సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సదస్సులను విజయవంతానికి అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్డీవోలు, ఇతర అధికారులు పనిచేయాలన్నారు. రెవెన్యూ సదస్సులలో హౌసింగ్, పంచాయతీ, విద్య, సర్వే, ఎస్పీడీసీఎల్, రిజిస్ట్రేషన్, సివిల్ సప్లైస్, తదితర శాఖల అధికారులు పాల్గొని సమన్వయంతో పని చేయాలని ఆయన తెలిపారు. గ్రామస్థాయిలో భూములకు సంబంధించి అన్ని సమస్యలను పరిష్కరించాలని, రెవెన్యూతో పాటు ఇతర గ్రామ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సదస్సుల నిర్వహణపై గ్రామంలో అందరికీ సమాచారం అందజేయాలన్నారు. అధికారుల బృందాలు తమ గ్రామాల పర్యటన గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించేలా ముందస్తుగా షెడ్యూల్ పై విస్తృత ప్రచారం కల్పించి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో రెవెన్యూ సదస్సులు సజావుగా నిర్వహించడంతో పాటు, ప్రతి లబ్ధిదారుని సమస్యల పరిష్కారించి లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ రెవెన్యూ సమావేశాల్లో గ్రామస్తులు తెలియజేసిన సలహాలు, సూచనలను దృష్టిలో ఉంచుకుని సదస్సులను నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సూచించారు.

## జగ్గంపేటలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ఉభయ పశ్చిమగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ టీచర్స్ ఎన్నికలు జగ్గంపేటలో ప్రశాంతంగా ముగిసింది. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మండల వ్యాప్తంగా 43 మంది ఓటర్లు ఉండగా 40 మంది తమ ఓటు హక్కును స్వతంత్రంగా వినియోగించుకున్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో చోటు చేసుకోకుండా స్థానిక సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో జగ్గంపేట ఎస్సై రఘునాథరావు తన సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు.

## ఎక్సైజ్ దాడులలో 400 లీ. బెల్లపు ఊట ధ్వంసం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు ఆదేశాల మేరకు దాడులు నిర్వహించి, గురువారం పెద్దాపురం సర్కిల్ పరిధిలోని గండేపల్లి మండలంలోని మురారి గ్రామంలో సారా తయారీకి నిల్వ ఉంచిన 400 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు.

ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై చిట్టిబాబు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు సిఐ తెలిపారు.

# జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ కాంప్‌లో చివరి రోజు

**– రైతు సదస్సులో – రైతులు శాస్త్రవేత్తల చర్చ కార్యక్రమం**
**– రైతులు ఆధునిక పద్ధతులు వినియోగించి వ్యవసాయ సాగులో అధిక దిగుబడులు సాధించాలి**
**– రైతు సదస్సును ప్రారంభించిన వ్యవసాయ అసోసియేట్ డీన్ డా.డి.శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రైతులు ఆధునిక పద్ధతులు వినియోగించి వ్యవసాయాన్ని లాభసాటి చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. డి.శ్రీనివాస్ తెలియచేశారు. గురువారం రాజమహేంద్రవరం రూరల్ మండలం రాజవోలు గ్రామం లో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం కాంప్‌లో భాగంగా ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.డి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఏడు రోజుల ప్రణాళికలో భాగంగా రాజవోలు గ్రామంలో ఆఖరి రోజు రైతు సదస్సు – రైతులు శాస్త్రవేత్తల చర్చ కార్యక్రమంపై సదస్సు నిర్వహించడం జరిగింది. అసోసియేట్ డీన్ డా. డి. శ్రీనివాస్ రిబ్బన్ కట్టింగ్ చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల దత్తత గ్రామమయిన రాజవోలు రైతులకు మిని కిట్స్ ద్వారా వరి విత్తనాలను ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సదస్సులో శాస్త్రవేత్తలు వివిధ పంటల దిగుబడులపై చేసిన సూచనలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు మినికిట్స్



ద్వారా వరి విత్తనాలను ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు. ఈ సందర్భంగా రాజవోలు గ్రామం లో ఏర్పాటు చేసిన సదస్సులో భాగంగా విద్యార్థులు ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు.ఈ స్టాల్స్ నందు సోలార్ లైట్ ట్రాప్,టెర్రస్ గార్డెన్,సమీకృత వ్యవసాయం, వర్షపు నీటి సేకరణ,సమగ్ర సస్య రక్షణ,గ్రీన్ హౌస్, ఎర తెర పద్ధతి, బయోగ్యాస్,డ్రిప్ ఇరిగేషన్, రైతు సేవ కేంద్రం, అంతర పంటలు,వర్మి కంపోస్టు,తుంపర సేద్యం,పట్టు పురుగుల పెంపకం,మురికి నీటి శుద్ధి విధానం,అజోల్లా పెంపకం,తేమ సంరక్షణ పద్ధతులు, వర్టికల్ హైడ్రానిక్స్ మొదలగు పద్ధతులపై స్టాల్‌ను ఏర్పాటు చేశారు. అసోసియేట్ డీన్, శాస్త్రవేత్తలు మరియు రైతులు ఈ ఎగ్జిబిషన్ సందర్శించారు. ఎన్ ఎస్ ఎస్ ఇంచార్జ్ సునీత విద్యార్థులు వారి యొక్క మోడల్స్ ను వివరించటం జరిగినది. గత వారం రోజులలో చేసిన కార్యక్రమాలు వివరించారు. అనంతరం రైతులతో చర్చ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా రైతు యం. శ్రీనివాసరావు వరిలో పొట్టకుల్లు తెగులు నివారణ గురించి అడిగి తెలుసుకున్నారు. మరొక రైతు కోటేశ్వరరావు మాట్లాడుతూ నానో యూరియా ఒక ఎకరం కి ఎంత వాడాలి అని అడగగా డాట్ సెంటర్ పెద్దాపురం శాస్త్రవేత్త డా. శర్మ 500 ఎంఎల్ కి పై పాటుగా వేయాలని తెలిపారు . అగ్రానమి ప్రొఫెసర్ అండ్ హెడ్ దక్షణామూర్తి మాట్లాడుతూ రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.

మండల వ్యసాయాధికారి మాట్లాడుతూ వరిలో సస్య రక్షణ మరియు సమగ్ర వ్యవసాయ విధానాల పై వివారించారు.

వెటర్నరీ డాక్టర్ మాట్లాడుతూ సూపర్ నేపియర్ అనే గడ్డి రకాల గురించి వివరించారు. చివరగా వరల్డ్ సాయిల్ డే సందర్భంగా విద్యార్థులు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ఇన్చార్జి డా.సిహెచ్. సునీత, డా. హెచ్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, కె. వి. కె. ఉండి, ప్రధాన శాస్త్రవేత్త మల్లికార్జున్, డాట్ సెంటర్, పెద్దాపురం ప్రధాన శాస్త్రవేత్త డా.శర్మ, వ్యవసాయ కళాశాల అధ్యాపకులు ఇతర శాస్త్రవేత్తలు, అగ్రానమీ ప్రొఫెసర్ అండ్ హెడ్ డా.దక్షిణామూర్తి ,ప్లాంట్ ఫిజియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా సంతోష్, మండల వ్యసాయ అధికారి , పశువైద్యదికారి,గ్రామ పెద్దలు రామకృష్ణ ,శ్రీనివాస రావు, కోటేశ్వరరావు మరియు ఇతర రైతులు, ఆర్ ఎస్ కేసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 79 శాతం ఎమ్మెల్సీ పోలింగ్

**– తాహసిల్దార్ సత్యనారాయణ**



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కిసంబంధించి మండలంలో 79 శాతం పోలింగ్ జరిగినట్లు స్థానిక తాహసిల్దార్ అల్లు సత్యనారాయణ వెల్లటించారు. మండల కేంద్రమైన రాజవొమ్మంగి ఎంపీపీ స్కూల్ వద్ద ఏర్పాటు చేసినపోలింగ్ కేంద్రం లో గురువారం ఉదయం గం8 నుండి సాయంత్రం4 వరకు నిర్వహించిన పోలింగ్‌లో 96 మందిఉపాధ్యాయులు తమఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలానికి చెంది121 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉందని తాహసిల్దార్ తెలిపారు. తహసిల్దార్ సత్యనారాయణ,సిఐ ఎన్ సన్యాసి నాయుడు, ఎస్ ఐ నరసింహ మూర్తి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ఎటువంటి ఆవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## పోలింగ్ కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు



**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్ :** రాజవొమ్మంగి ఎంపీపీ పాఠశాల వద్ద గురువారం ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం వద్ద మెడికల్ క్యాంప్ నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారిసుష్మా ఆధ్వర్యంలో ఎన్నికల సిబ్బందికి, ఉపాధ్యాయ ఓటర్లకు వైద్య సేవలు అందించారు. డాక్టర్ సుష్మా,సి హెచ్ ఓ పద్మావతి, స్టాఫ్ నర్స్ మల్లేశ్వరి, ఏ ఎన్ ఎం రత్నకుమారి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ ఉన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాల మొదటి సెమిస్టర్ పరీక్షల నోటిఫికేషన్

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆదిత్యడిగ్రీ మరియు పీజీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) మొదటి సెమిస్టర్ పరీక్షల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ , ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల బోర్డు హాలులో ఇటీవల అకడమిక్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ మేరకు ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు డిగ్రీ మొదటి సంవత్సరం తొలి సెమిస్టర్ పరీక్షల నోటిఫికేషన్ ను అకడమిక్ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ నాయుడు, పరీక్షల నియంత్రణాధికారి సిహెచ్ వివి సత్యనారాయణ విడుదల చేశారు. సెమిస్టర్ పరీక్షల ఫీజు ఈనెల 12వ తేదీ లోగా చెల్లించాలని అన్నారు. ఎగ్జామినేషన్ పోర్టల్ ద్వారా అప్లికేషన్ పూర్తి చేయాలని, పరీక్ష ఫీజు ఆన్లైన్లో చెల్లించుకునే అవకాశం కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాల బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్లు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ పిడుగులమ్మ తల్లి ఆలయంలో అవకతవకలు



**కాకినాడ,మేజర్‌న్యూస్:** స్థానిక డైరీఫార్మ్ సెంటర్ సంజయ్ నగరంలో వేంచేసి ఉన్న గ్రామ దేవత అయిన శ్రీ పిడుగులమ్మ తల్లి అమ్మ వారి ఆలయ నిర్వహన విషయంలో గత వైసిపి ప్రభుత్వ పాలకవర్గంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు నిగ్గుతేల్చాలని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ వమ్మి బాలాజీ పోర్ట్ పోలీస్ స్టేషన్ ఎస్సైకి వినతిపత్రం సమర్పించిసిఐ సునీల్ కుమార్‌కు విషయాన్ని వివరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ వమ్మి బాలాజీ మాట్లాడుతూ శ్రీ పిడుగులమ్మ అమ్మవారి ఆలయ నిర్వహణలో అప్పటి పాలకవర్గం హయాంలో జరిగిన నిధులు దుర్వినియోగంపై మీడియాతో మాట్లాడుతూ గత వైసిపి పాలకవర్గ సభ్యులు ఆలయానికి వచ్చిన ఆదాయం మరియు అమ్మవారికి చెందిన వెండి, బంగారు ఆభరణాలను అవకతవకలు నిధులు దుర్వినియోగం చేశారని అయితే ప్రస్తుత ఉత్సవ కమిటీ సభ్యులకు అప్పగించే సమయంలో చాలా తేడాలను ఉన్నట్లు గుర్తించామని అంతేకాక అమ్మవారి హుండీ ఆదాయం సుమారు 6లక్షల రూపాయల పైబడి ఉన్నప్పటికీ అమ్మవారి బంగారు ఆభరణం 2లక్షల 50వేల రూపాయలకు తాకట్టు పెట్టి ఉత్సవాలు జరిపించినట్లు లెక్కలు చెబుతున్నారని, అదేవిధంగా ఆలయం పున:నిర్మాణ సమయంలో పెద్దసంఖ్యలో దాతలు చిన్నమొత్తంలో విరాళాలు ఇచ్చినప్పటికీ వాటిని లెక్కల్లో చూపించలేదని, కేవలం 5వేల రూపాయలు పైబడి ఇచ్చిన వారి విరాళాలు మాత్రమే లెక్కలు చూపించి 5వేల కంటే తక్కువ ఇచ్చిన వారి వివరాలు ఎక్కడా నమోదు చేయలేదని, అదేవిధంగా గత ఎన్నికల సమయంలో అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి ఆలయాన్ని తామే నిర్మించామని చెప్పడం జరిగిందని, అదే నిజమైతే ఆలయ నిర్మాణానికి దాతలు ఇచ్చిన విరాళాలు ఏమయ్యాయో నిగ్గుతేల్చాలని, దీనిపై సమగ్ర విచారణ జరిపి అమ్మవారి ఆస్తులు మరియు ఆదాయం తిరిగి అమ్మవారిని చేరేలా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బాసి రమణా రెడ్డి, యలమంచిలి శ్రీను యాదవ్, సరగడ రమణా రెడ్డి, పలివెల బాబ్జి, జొన్నా వెంకన్న, గొరుసు ఆదిబాబు, సప్పా కుమార్, వమ్మి దుర్గాశంకర్, ఆకేటి గోవిందు, పరిమి వీరభద్రరావు, ఎస్.కె బాషా, కుప్పిలి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవం..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** భూమి ఆరోగ్య పరిస్థితి పై రైతులలో అవగాహన కల్పించేందుకు ప్రపంచ నేల ఆరోజు దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిని బి జ్యోతి వెల్లడించారు. ఆమె ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవం క్యాంపైన్ నిర్వహించారు. ఏలేశ్వరం మండల పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి జ్యోతి రైతులకు నేల ఆవశ్యకతను గూర్చి వివరించారు. 2002లో అంతర్జాతీయ సాయిల్ సైన్సెస్ యూనియన్ డిసెంబర్ 5న నేల దినోత్సవం జరిపేందుకు తీర్మానం చేసిందన్నారు. దీనిపై అవగాహన కలిగించేందుకే ఏటా డిసెంబర్ 5న ప్రపంచ నేల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పంచభూతాల్లో ఒకటైన నేల లేకపోతే ఈ ప్రపంచమే లేదని, సకల జీవరాశి మనుగడకీ నేల కీలకమైంది అన్నారు తెలి కానీ మానవుని జీవన శైలి వల్ల రసాయన పద్ధతిలో ఎరువులు ఎక్కువగా వాడుతూ వ్యవసాయం చేయడం వల్ల నేల సారాన్ని కోల్పోతుందని తెలిపారు. ఇప్పటికీ మనం నేలను సంరక్షించకపోతే భావి తరాల మనుగడ ఆగమ్యగోచరంగా మారుతుందన్నారు. ఏటా నేల దినోత్సవం నాడు విద్యార్థులకు, ప్రజలకు దీనిపై అవగాహన కలిగిస్తున్నామ న్నారు. నేలను కాపాడకపోతే చెట్లు పెరగవనీ పంటలు పండవనే విషయాన్ని గుర్తు చేయడం జరిగింది. ప్రస్తుతం భూమి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని రోజూ లక్షల టన్నుల చెత్త భూమిపై పేరుకుపోతోందన్నా రు. ప్లాస్టిక్ వాడకం భూమికి హానికరంగా మారిందని అంతటా ఇదే పరిస్థితి నెలకొంది అన్నారు. దీని వల్ల నేలలో సహజ సారం దెబ్బతింటోందని తెలిపారు. ప్రతి ఒక్కరం ఎంతో కొంత ప్రయత్నించడం ద్వారా నేలకు జరిగే నష్టాన్ని కొంతైనా తగ్గించవచ్చన్నారు. భూ శాస్త్రవేత్తలు నేలను సంరక్షించడం కోసం సంప్రదాయపద్ధతుల్లో పంటలు పండించాలని నీటి వృథాను తగ్గించుకోవాలని అడవుల పెంపకం ద్వారా భూసారం పెరుగుతుందని స్లోగన్స్ చెప్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వ్యవసాయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అధిక మొత్తంలో రైతులు పాల్గొన్నారు.

## మూడు మండలాల్లో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు




**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు కొవ్వూరు నియోజకవర్గం మూడు మండలాలలో ప్రశాంతంగా ముగిసాయని ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. గురువారం కొవ్వూరు నియోజకవర్గంలోని తాళ్లపూడి, చాగల్లు కొవ్వూరు పట్టణం మరియు మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆర్డిఓ సుస్మిత రాణి, డి.ఎస్.పి జి.దేవకుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గం లో 90.88% ఓటింగ్ ప్రక్రియ జరిగిందని మొత్తం నియోజకవర్గంలో 351ఓట్లు ఉండగా 319 మంది తమ ఓటు హక్కును వినియోగి ంచడం జరిగిందన్నారు.మండలాలు వారిగా కొవ్వూరు పట్టణం మరియు మండలంలో 209 మంది (89.69%), చాగల్లులో 54 మంది (93%), తాళ్లపూడిలో 56 మంది (93.3%)తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను పటిష్ట బందోబస్తుల మధ్య రాజమహేంద్రవరం తరలించడం జరిగిందని తెలిపారు.

# ప్రశాంతంగా పోలింగ్

ప్రశాంతంగా ముగిసిన తూర్పు – పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్..
-ఆరు జిల్లాల పరిధిలో116 పోలింగ్ కేంద్రాలలో 92.62 శాతం పోలింగ్ నమోదు..
-తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్.






**సూర్య బ్యూరో ఉమ్మడి గోదావరి జిల్లాలు :** గురువారం ఆరు జిల్లాల పరిధిలో ఉదయం 08 గంటల నుంచి సాయంత్రం 04 గంటల వరకు జరిగిన ఉమ్మడి తూర్పు- పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 116 కేంద్రాలలో ఉదయం 8 గంటల నుండి ప్రారంభమై సాయంత్రం 04గంటల వరకు ఎక్కడా ఎటువంటి సంఘటనలకు తావులేకుండా ప్రసాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ ముగిసిందని ఆయన తెలిపారు. కాకినాడ కలెక్టరేట్ లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఏఆర్వో ఆధ్వర్యంలో వివిధ పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్ సరళిని నిత్యం పర్యవేక్షించడం జరిగిందన్నారు. కంట్రోల్ రూమ్ నుంచి ప్రతి రెండు గంటలకు ఓటింగ్ శాతం విడుదల చేయడం జరిగిందన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులు కాకినాడ జేఎన్టీయూ డాక్టర్ బీఆర్. అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ వద్ద ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచడం జరుగుతుందని ఆయన అన్నారు. పోలింగ్ సిబ్బంది నుంచి పోలింగ్ సామాగ్రిని తిసుకునేందుకు ప్రత్యేకంగా రిసెప్షన్ కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

**జిల్లాలవారిగా నమోదైన ఓటింగ్ వివరాలు:**కాకినాడ జిల్లాలో 22 పోలింగ్ కేంద్రాల్లో 3,418 ఓటర్లకుగాను 3,118 మంది ఓటు హక్కు వినియోగించుకోగ –91.22 శాతం పోలింగ్ నమోదైందన్నారు.తూర్పుగోదావరి జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాల్లో 2,990 మంది ఓటర్లకు గాను 2,753 మంది ఓటు హక్కు నియోగించుకోగా – 92.07శాతం పోలింగ్ నమోదైందన్నారు.డా.బీఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 22 పోలింగ్ కేంద్రాల్లో 3,296 ఓటర్లకు గాను 3,138 మంది ఓటు హక్కు నియమించుకోగా –95.21 శాతం పోలింగ్ నమోదయింది అన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో 12 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 637 మంది ఓటర్లకు గాను 565మంది ఓటు హక్కు వినియోగించుకోగ –88.70 శాతం పోలింగ్ నమోదైందని ఆయన తెలిపారు.పశ్చిమగోదావరి జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 3,729 ఓటర్లకు 3, 484మంది ఓటు హక్కు వినియోగించుకోగా 93.43 శాతం పోలింగ్ నమోదయిందన్నారు.ఏలూరు జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2,667 ఓటర్లకు గాని 2,444 మంది ఓటు హక్కు నియమించుకోగ 91.64 శాతం పోలింగ్ నమోదయిందన్నారు. మొత్తం ఉమ్మడి తూర్పుగోదావరి– పశ్చిమగోదావరి జిల్లాలో 116 పోలింగ్ కేంద్రాల్లో 16,737 మంది ఓటర్లకు 15, 502 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నార్నారు. మొత్తం 92.62 శాతం పోలింగ్ నమోదు అయినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వెల్లడించారు.

## నన్నయ వర్సిటీ యోగా జట్టు ఎంపిక



**రాజానగరం, మేజర్ న్యూస్ :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఇంటర్ కాలేజీయట్ యోగా మెన్ అండ్ ఉమెన్ కమ్ యూనివర్సిటీ టీమ్ సెలక్షన్స్ ను నిర్వహించారు. గురువారం యూనివర్సిటీ యోగా హాల్ లో నిర్వహించిన ఈ పోటీలకు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల నుండి మెన్ అండ్ ఉమెన్ అభ్యర్థులు హాజరై తమ ప్రతిభను కనపరిచారు. పోటీల ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్, స్పోర్ట్స్ బోర్డు ఇన్చార్జ్ సెక్రటరీ ఆచార్య జి.సుధాకర్ హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు యోగా ఎంతో దోహదపడుతుందన్నారు. దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు యోగా ఉపయోగపడుతుందని తెలిపారు. యోగాసనాలలో విద్యార్థులంతా పట్టు సాధించి, ఆరోగ్యవంతమైన సమాజానికి కృషి చేయాలన్నారు. విశ్వవిద్యాలయ యోగా పోటీల్లో చక్కని ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల మాట్లాడుతూ నన్నయ విశ్వ విద్యాలయంలో యోగా పోటీల నిర్వహణకు సహకరించిన వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులకు కృతజతలు తెలిపారు. నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో యోగా అందరూ అలవర్చుకోవాలని సూచించారు. యోగా పోటీలలో ప్రతిభ కనపరిచిన ఆరుగురు అభ్యర్థులు మరియు అదనంగా మరో ఇద్దరు మొత్తం ఎనిమిది మంది మెన్, ఎనిమిది మంది ఉమెన్ అభ్యర్థులను యూనివర్సిటీ టీమ్ గా ఎంపిక చేసారు. వారిలో యూనివర్సిటీ మెన్ టీమ్ గా ఎన్.కె.వి.టి.గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ రాజమండ్రి నుండి టి.సూర్య, జి.స్వామి, ఆకుల శ్రీరామ డిగ్రీ కాలేజ్ తణుకు నుండి టి.పవన్ కుమార్, కె.పవన్ కుమార్, డి.మణికంఠ, జె.మణిసత్య, గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ నుండి పి.సత్తిబాబు, ఎం.హరినంద కిషోర్ ఎంపిక అయ్యారు. యూనివర్సిటీ ఉమెన్ టీమ్ గా ఎస్.కె.ఎస్.డి.మహిళా కళాశాల తణుకు బి.భవని ప్రసన్న, బి.నాగలక్ష్మి దుర్గ, కె.జ్యోతి, ఎ.సౌమ్య నాగవల్లి, డి.ఎన్.ఆర్. కాలేజ్ భీమవరం సిహెచ్.మాధవి, ఆకుల శ్రీరామ డిగ్రీ కాలేజ్ తణుకు టి.లావణ్య, పి.నాగలక్ష్మి, గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ రాజమండ్రి కె.హర్షన దేవి ఎంపిక అయ్యారు. వీరు ఈ నెల 24 నుండి 27 వరకు కిట్ యూనివర్సిటీ భువనేశ్వర్ లో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీలు డా.కె.బాలసత్యనారాయణ, డా.ఎ.సత్య నారాయణ, అబ్జర్వర్ ఎల్.రమేష్, సెలక్షన్ కమిటీ మెంబర్స్ డా.శివశంకర్, ఇ.గౌరి అనూష, ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు డా.బి.రామ్ గోపాల్, డేవిడ్, సుబ్రహ్మణ్యం, భాషా తదితరులు పాల్గొన్నారు.